ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 30.06.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. విద్యావంతులైన యువజనులు తమ నైపుణ్యాలు పెంచుకుంటూనే, తమ సంస్కృతి, మూలాలకు కట్టుబడి ఉండాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పిలుపునిచ్చారు.
2. నిబంధనలను అనుసరించి నిజాయితీగా పని చేసేవారికి విదేశీ విరాళాలు అందుకునేందుకు వ్యవస్థ కూడా తోడ్పడుతుందని, కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు.
3. దేశవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలకు అవకాశం ఉన్న ప్రదేశాలను గుర్తించి, 50 వేల కోట్ల రూపాయలతో మరమ్మత్తులు చేపట్టమని కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కారీ చెప్పారు.
4. ఫిఫా వరల్డ్ కప్ ఫుట్ బాల్ టోర్నమెంట్ లో మొరాకో, పరాగ్వే రౌండ ఆఫ్ 16కి చేరుకున్నాయి.

------------------------------

**EVE PREZ- AP VISIT**

**విద్యావంతులైన యువజనులు తమ నైపుణ్యాలు పెంచుకుంటూనే, తమ సంస్కృతి, మూలాలకు కట్టుబడి ఉండాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పిలుపునిచ్చారు** విశాఖపట్నంలో జరిగిన సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (ఆంధ్రప్రదేశ్ కేంద్ర గిరిజన విశ్వవిద్యాలయం) మొదటి స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించారు. సమానత్వంతో కూడిన, అందరినీ కలుపుకుపోయే సమాజాన్ని నిర్మించడానికి విద్యను ఒక సాధనంగా ఉపయోగించుకోవాలని ఆమె విద్యార్థులకు పిలుపునిచ్చారు. చదువుకున్న

యువత కేవలం తమ సొంత ఎదుగుదల కోసమే కాకుండా, సమాజంలోని బలహీన వర్గాల అభ్యున్నతికి దేశ నిర్మాణానికి కృషి చేయాలని ఆమె అన్నారు. విద్య కేవలం ఉద్యోగం సంపాదించడానికే పరిమితం కాకుండా.. సమాజం, సంస్కృతి, సంప్రదాయాలు ఆర్థిక ప్రగతిని బలోపేతం చేయడానికి సహాయపడాలని పేర్కొంటూ, విద్యార్థులు సామాజిక మార్పునకు వాహకులుగా మారాలని రాష్ట్రపతి ఆకాంక్షించారు. చదువుకున్న ప్రతి యువకుడు వెనుకబడిన వారిని ముందుకు తీసుకురావడానికి సహాయపడాలని, 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతదేశం (వికసిత్ భారత్) లక్ష్యాన్ని సాధించడంలో తమ వంతు సహకారాన్ని అందించాలని ఆమె అన్నారు.

## S/B - PRESIDENT

అర్థవంతమైన విద్య ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ, విద్యార్థులు విద్యాపరమైన అభ్యాసాన్ని ఆచరణాత్మక జ్ఞానంతో ముడిపెట్టాలని రాష్ట్రపతి ముర్ము సూచించారు. వేగంగా మారుతున్న ప్రపంచ అవసరాలను తీర్చడానికి కొత్త నైపుణ్యాలను పెంపొందించుకుంటూనే, తమ సమాజం, సంస్కృతి సంప్రదాయాలతో ఎల్లప్పుడూ ముడిపడి ఉండాలని చెప్పారు. సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ వంటి సామాజిక న్యాయం అనే లక్ష్యంతో ఏర్పాటైన సంస్థలకు గిరిజన విద్య, ఆరోగ్యం, నైపుణ్యాభివృద్ధి, జీవనోపాధి అటవీ హక్కులను ప్రోత్సహించడంలో మరింత ఎక్కువ బాధ్యత ఉందని ఆమె అభిప్రాయపడ్డారు. గిరిజన సాధికారత కోసం ఈ విశ్వవిద్యాలయం చేపట్టిన సైన్స్ అండ్ టెక్నాలజీ హబ్, ట్రైబల్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ క్షేత్రస్థాయి అభివృద్ధి కార్యక్రమాలను ఆమె అభినందించారు. గిరిజన భాషలు, మాండలికాలను పరిరక్షించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పిన ఆమె.. కోయ, సవర వంటి గిరిజన వర్గాల మాండలికాలను విశ్వవిద్యాలయం డాక్యుమెంటింగ్ లిఖితబద్ధం చేయడాన్ని శ్లాఘించారు. డిగ్రీలు పూర్తి చేసిన విద్యార్థుల్లో దాదాపు 40 శాతం మంది, బంగారు పతకాలు సాధించిన వారిలో సుమారు 70 శాతం మంది మహిళలు ఉండటంపై రాష్ట్రపతి ముర్ము హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ మాట్లాడుతూ, భారతదేశ జ్ఞాన వ్యవస్థకు

మూలాలు గిరిజన సమాజంలోనే ఉన్నాయని, ఈ సాంప్రదాయ మేధస్సును సమకాలీన అవసరాలకు అనుగుణంగా మార్చుకోవాలని ఆయన సూచించారు.

**NSD**

**--------------------------**

**SHAH FCRA PORTAL**

కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈ రోజు న్యూఢిల్లీలో విదేశీ విరాళాల నియంత్రణ చట్టం (FCRA) 2.0 పోర్టల్‌ను ఎలక్ట్రానిక్ ఓవర్సీస్ సిటిజన్ ఆఫ్ ఇండియా (e-OCI) కార్డ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా అమిత్ షా మాట్లాడుతూ.. ఈ రెండు చొరవలు పౌర సేవలను మెరుగుపరుస్తాయని ఎఫ్‌సిఆర్‌ఏ (FCRA) పోర్టల్ ద్వారా విరాళాలు పొందే వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగిస్తాయని చెప్పారు. ఉద్దేశం స్పష్టంగా, విధానం పారదర్శకంగా ఉండి, సాంకేతికతను స్వీకరించే మనస్తత్వం ఉన్నప్పుడు. నిజాయితీపరులైన ప్రజలకు అన్ని రకాల పరిపాలన సులభతరం అవుతుందని ఆయన అన్నారు. **నిబంధనలను అనుసరించి నిజాయితీగా పని చేసేవారికి విదేశీ విరాళాలు అందుకునేందుకు వ్యవస్థ కూడా తోడ్పడుతుందని, కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా అన్నారు.**

తప్పులు చేసేవారిపై కఠినమైన నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయబడిందని, దీనివల్ల దేశ భద్రత మరింత పెరుగుతుందని ఆయన నొక్కి చెప్పారు. పాత ఓసీఐ (OCI) వ్యవస్థలో ఎదురైన ప్రారంభ సమస్యలను కొత్త వ్యవస్థలో పరిష్కరించామని, ఇది 50 లక్షల కంటే ఎక్కువ మంది ఓసీఐ కార్డ్ హోల్డర్లకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని హోంమంత్రి తెలిపారు.

**NSD**

**--------------------------**

**JITHENDRA - CSIR**

హైదరాబాద్ తార్నాకలోని పరిశోధనా సంస్థ CSIR - ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (IICT) లో నూతన పరిశోధనా సౌకర్యాల ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. దేశీయ సాంకేతిక పరిజ్ఞానాన్ని, పరిశోధనలను మరింత బలోపేతం చేసే లక్ష్యంతో ఇక్కడ నిర్మించిన అత్యాధునిక ల్యాబ్‌లను కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ సహాయ మంత్రి జితేంద్ర సింగ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. వీటితో పాటు సంస్థలో నిర్మించనున్న

నూతన హాస్టల్ భవనానికి కూడా ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా ఉన్న 37 CSIR ల్యాబ్‌లు సరికొత్త ఆవిష్కరణలతో సరికొత్త పుంతలు తొక్కుతున్నాయని కొనియాడారు. ముఖ్యంగా 'వన్ వీక్ వన్ ల్యాబ్', 'వన్ వీక్ వన్ థీమ్' వంటి కార్యక్రమాల ద్వారా ఈ ల్యాబ్‌ల గుర్తింపు ప్రజా బాహుళ్యంలోకి వీటి చేరిక బాగా పెరిగిందని స్పష్టం చేశారు.

**NSD**

**--------------------------**

**REV. JAISHANKAR-MOBILITY FORUM**

న్యూఢిల్లీలో జరిగిన 'హ్యూమన్ రిసోర్స్ మొబిలిటీ ఫోరమ్'లో విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ ప్రసంగించారు. భారతదేశం ఇప్పటివరకు 26 కంటే ఎక్కువ దేశాలతో 28 వలస రవాణా భాగస్వామ్య ఒప్పందాలపై సంతకాలు చేసిందని, మరికొన్ని దేశాలతో ప్రస్తుతం చర్చలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు.

**BYTE-JAISHANKAR**

అక్రమ వలసలు, దోపిడీ పద్ధతులు, మోసపూరిత మధ్యవర్తులు మానవ అక్రమ రవాణాను అరికట్టడానికి దేశాల ఉమ్మడి బాధ్యతను ఆయన నొక్కి చెప్పారు. మానవ వనరుల రవాణా అనేది కేవలం ప్రజలు ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి మారడం కంటే చాలా ఎక్కువని, అన్నారు.

**NSD**

**--------------------------**

**GADKARI - ROAD SAFETY**

న్యూఢిల్లీలో జరిగిన రహదారి భద్రత కార్యక్రమాన్ని ఉద్దేశించి కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ప్రసంగించారు. దేశవ్యాప్తంగా ప్రమాదాలు ఎక్కువగా జరిగే బ్లాక్ స్పాట్లు కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉన్న రహదారి భాగాలను ప్రభుత్వం గుర్తించిందని, సుమారు 50 వేల కోట్ల రూపాయల వ్యయంతో వాటి అభివృద్ధి పనులను చేపట్టిందని ఆయన ఈ రోజు పేర్కొన్నారు. సరైన సైనేజీలు లేన్ మార్కింగ్‌లు అండర్‌పాస్‌లతో సహా అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన రోడ్ ఇంజనీరింగ్‌ను

నిర్ధారించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని గడ్కరీ తెలిపారు. రహదారి భద్రతను పెంపొందించడంలో ప్రజలు పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలని మంత్రి పిలుపునిచ్చారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని, మితిమీరిన వేగాన్ని నివారించాలని, హెల్మెట్లు సీట్ బెల్టులు ధరించాలని, లేన్ క్రమశిక్షణను పాటించాలని డ్రైవింగ్ చేస్తున్నప్పుడు మొబైల్ ఫోన్లు వాడకుండా ఉండాలని మిస్టర్ గడ్కరీ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

**NSD**

---------------------------

**AMARNATH-YATRA**

వార్షిక అమర్‌నాథ్ యాత్రకు సంబంధించి, భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ 55 వేల మంది యాత్రికుల వసతి కోసం విస్తృత ఏర్పాట్లు పూర్తి చేశారు. శ్రీ అమర్‌నాథ్ శ్రైన్ బోర్డ్ ఛైర్మన్ కూడా అయిన లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా యాత్రికుల మొదటి కాన్వాయ్‌ను జెండా ఊపి ప్రారంభించనున్నారు. 3,880 మీటర్ల ఎత్తులో ఉన్న అమర్‌నాథ్ గుహాలయంలోని స్వయంభూ శివలింగ దర్శనం కోసం సాగే ఈ 57 రోజుల తీర్థయాత్ర జూలై 3న ప్రారంభం కానుంది. అనంతనాగ్ జిల్లాలోని సంప్రదాయ 48 కిలోమీటర్ల నున్వాన్-పహల్గామ్ మార్గం ద్వారా, గందర్బల్ జిల్లాలోని కాస్త తక్కువ దూరంతో కూడిన అత్యంత నిటారైన 14 కిలోమీటర్ల బాల్తాల్ మార్గం ద్వారా ఈ యాత్ర ప్రారంభమవుతుంది.

జమ్మూ డివిజన్ కమీషనర్ రమేష్ కుమార్ మాట్లాడుతూ, జమ్మూ డివిజన్ వ్యాప్తంగా దాదాపు 55 వేల మంది యాత్రికులకు వసతి కల్పించడానికి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

**NSD**

---------------------------

**REV. INDIA-PAK FATF**

ఉగ్రవాదానికి నిధుల సరఫరా మనీ లాండరింగ్‌కు వ్యతిరేకంగా సాగుతున్న ప్రపంచ పోరాటంలో ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్ ఫోర్స్ (FATF) ఒక అనివార్యమైన భాగమని అభివర్ణిస్తూ, మన దేశం దానికి తన బలమైన మద్దతును పునరుద్ఘాటించింది. పర్యవేక్షణను పెంచడం కోసం పొరుగు దేశమైన పాకిస్తాన్‌ను ఎఫ్ఏటీఎఫ్ (FATF) గ్రే లిస్ట్‌లో ఉంచిన తర్వాత,

ఆ సంస్థపై పాకిస్తాన్ విమర్శలు చేసిన నేపథ్యంలో భారతదేశం ఈ ప్రకటన చేసింది. ఉగ్రవాద నిరోధక వారం సందర్భంగా UN లో జరిగిన ఒక అనుబంధ కార్యక్రమంలో ఐరాసలో భారత శాశ్వత ప్రతినిధి పి. హరీష్ మాట్లాడారు.

**NSD**

**--------------------------**

**EVE. FIFA WORLD CUP:** ఫిఫా ప్రపంచకప్‌లో మొరాకో  పరాగ్వే జట్లు రౌండ్ ఆఫ్ 16 కు దూసుకెళ్లాయి. మెక్సికోలోని గ్వాడాలుపేలో జరిగిన ఉత్కంఠభరితమైన మ్యాచ్‌లో నిర్ణీత సమయానికి 1-1 తో డ్రా ముగియగా.. పెనాల్టీ షూట్-అవుట్‌లో మొరాకో 3-2 తేడాతో నెదర్లాండ్స్‌ను ఓడించింది. అమెరికాలోని బోస్టన్‌లో జరిగిన మరో మ్యాచ్‌లో జర్మనీని ఓడించి పరాగ్వే రౌండ్ ఆఫ్ 16 లోకి ప్రవేశించింది.

**NSD**

**--------------------------**

**EVE PREZ- AP VISIT:** President Droupadi Murmu today called upon students to use education as a means to build an equitable and inclusive society while addressing the first convocation of the Central Tribal University of Andhra Pradesh in Visakhapatnam. She said educated youth should not work only for their own progress but also strive to uplift the weaker sections and contribute to nation-building. The President urged students to become agents of social transformation, saying education should go beyond securing employment and help strengthen society, culture, traditions and economic progress. She said every educated youth should help bring forward those left behind and contribute towards achieving the goal of a developed India by 2047. Emphasising the importance of meaningful education, President Murmu said students should combine academic learning with practical knowledge and remain connected to their community, culture and traditions while acquiring new skills to meet the demands of a rapidly changing world. She said institutions established with the objective of social justice, such as the Central Tribal University, have a greater responsibility to promote tribal education, healthcare, skill development, livelihoods and forest rights. The President

said the benefits of modern science should reach every section of society while preserving India's rich heritage. She appreciated the University's initiatives, including its Science and Technology Hub, Tribal Skill Development Centre and grassroots development programmes for tribal empowerment. She also stressed the need to preserve tribal languages and dialects and lauded the University's documentation of the dialects of tribal communities, including the Koya and Savara. President Murmu expressed happiness that nearly 40 percent of the graduating students and around 70 per cent of the gold medal recipients are women, saying this reflects the University's inclusive outlook and commitment to gender justice. Union Education Minister Dharmendra Pradhan said India's knowledge system has its roots in tribal society, which has preserved invaluable knowledge of nature, forests, agriculture and animal husbandry. He said this traditional wisdom should be adapted to contemporary needs.

**SHAH FCRA PORTAL:** Union Home Minister Amit Shah today launched the Foreign Contribution (Regulation) Act (FCRA) 2.0 Portal and the Electronic Overseas Citizen of India (e-OCI) Card in New Delhi. Speaking on the occasion, Mr Shah said both initiatives will improve citizen services and address the difficulties faced by those receiving donations through the FCRA portal. He said when the intention is clear, the policy is transparent, and there is a mindset to embrace technology, then all forms of governance becomes easier for honest people. He underlined that a strict surveillance system is established against wrongdoers, and the country becomes increasingly secure. The Home Minister informed that the initial problems faced in the OCI system have been resolved in the new system, and it will bring great convenience to more than 50 lakh OCI cardholders.

**REV. JAISHANKAR-MOBILITY FORUM:** External Affairs Minister Dr S Jaishankar today said that India signed 28 migration and mobility partnership agreements with over 26 countries, while several others are currently under negotiation. He highlighted the collective responsibility of nations to combat illegal migration, exploitative practices, fraudulent intermediaries and human trafficking. The Minister said this while speaking at the Human Resource Mobility Forum in New Delhi. He underlined the use of digital systems and tools in the transformation of governance in migration. Dr Jaishankar said that India’s commitment to safe and legal

mobility is reflected in the e-Migrate platform, and since its inception more than five million immigration clearances have been issued. Dr Jaishankar underscored that India also recognizes the need for bilateral collaboration in ensuring safe, orderly, and legal migration. Dr Jaishankar said that India's vision for mobility is not limited to facilitating overseas employment opportunities, rather as a very important pillar of international cooperation. He added, these partnerships are based on mutual benefit, shared responsibility and long-term sustainability.

**GADKARI - ROAD SAFETY:** Union Minister for Road Transport and Highways, Nitin Gadkari today noted that the government has identified accident-prone black spots and landslide-prone stretches across the country and has undertaken improvement works with a cost of 50 thousand crore rupees. Addressing an event on Road Safety in New Delhi, Mr Gadkari stated that efforts are also being made to ensure international-standard road engineering, including proper signage, lane markings and underpasses. The Minister also called greater public participation in promoting road safety. Mr Gadkari also urged motorists to follow traffic rules, avoid overspeeding, wear helmets and seat belts, maintain lane discipline, and refrain from using mobile phones while driving. **(BYTE - GADKARI**

**AMARNATH-YATRA:** Elaborate arrangements for accommodation of 55 thousand pilgrims have been put in place for the annual Amarnath Yatra, with the focus on enhanced security. Lieutenant Governor Manoj Sinha, who is also the chairman of the Shri Amarnath Shrine Board will flag off the first convoy. The 57-day pilgrimage to the 3 thousand 880 metre high Amarnath cave shrine will commence on 3rd July. The Yatra will commence from the traditional 48-kilometers Nunwan-Pahalgam route in Anantnag district and the shorter but steeper 14-kilometer Baltal route in Ganderbal district. Divisional Commissioner of Jammu Ramesh Kumar said that arrangements have been made to accommodate around 55 thousand pilgrims across the Jammu division.

**REV. INDIA-PAK FATF:** India has reaffirmed its strong support for the Financial Action Task Force, describing it as an indispensable pillar of the

global fight against terrorism financing and money laundering. The statement came after Pakistan criticised the FATF following the neighbouring country placement on the organisation's grey list for increased monitoring. Speaking at a UN event on the sidelines of Counter-Terrorism Week, India’s Permanent Representative to the **UN, P.** Harish, said attempts to question FATF’s credibility reflect fear of scrutiny rather than genuine concerns. financial risks.

**EVE. FIFA WORLD CUP:** n the FIFA World Cup, Morocco, and Paraguay have advanced to the Round of 16. Morocco defeated Netherlands 3-2 on penalties after a thrilling 1-1 draw in Guadalupe, Mexico. Germany suffered a stunning exit after losing 3-4 to Paraguay in a penalty shootout in Boston, USA, following a 1-1 draw.